

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త


## చంద్రబాబుతో దేవదేవుని దర్శించుకున్న మంత్రి నారాయణ



**నెల్లూరు, జూన్ 13, ప్రభాతవార్త – వైద్యం** మంత్రిగా పదవి ప్రమాణ స్వీకారం చేసిన డాక్టర్ పొంగూరు నారాయణ గురువారం కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారాభువనేశ్వరి, మంత్రి నారాలోకేష్, బ్రాహ్మణి దంపతులతో పాటు కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ దంపతులతో కలిసి ఆయన శ్రీవారి సేవలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఆయురా రోగ్యాలతో వర్ధిల్లాలని నారాయణ ఆకాంక్షించారు.

## రాజధాని రైతుల్ని సత్కరించిన ఎమ్మెల్యే కావ్య



**కావలి, జూన్ 13 ప్రభాతవార్త** రాజధాని రైతుల్ని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి(కావ్య కృష్ణారెడ్డి) పేరుపేరున పలకరిస్తూ దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజయం సాధించడంలో అమరావతి రాజధాని రైతులు కీలక పాత్ర పోషించారని కొనియాడారు. గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు రాజధాని రైతులు ఘనంగా స్వాగతం పలికారు. చంద్రబాబు వెళ్లే దారి మొత్తం పూలుపర్చారన్నారు. చంద్రబాబుపై పూలు చల్లుతూ ఆనందాల్ని వ్యక్తం చేశారన్నారు. అమరావతి రాజధానిగా వుండాలని రైతులు చేసిన పోరాటాన్ని కావ్య ప్రశంసించారు. ఆయన రాజధాని రైతుల్ని ప్రశంసిస్తూ కృషిని కొనియాడారు.

## ప్రశాంతిరెడ్డితో భేటీ అయిన వ్యవసాయాధికారులు




**నెల్లూరు, జూన్13, ప్రభాతవవార్త – వైద్యం** కోవూరు తెలుగుదేశం పార్టీ శాసనసభ సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని కోవూరు నియోజకవర్గ వ్యవసాయ అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా నెల్లూరులోని విపిఆర్ నివాసానికి చేరుకున్న ఏడి డి. సుజాత, ఏవో మేరి కమల, నాగార్జున తదితరులు ప్రశాంతి రెడ్డిని కలిసి ప్రత్యేకంగా భేటీ అయ్యారు. రానున్న ఖరీఫ్ సీజన్‌లో పంటల సాగు వివరాలతో పాటు నియోజకవర్గంలో వ్యవసాయ సంబంధిత విషయాలపై వారితో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి చర్చించారు. అదే విధంగా కొడవలూరు మండల పంచాయితీ సెక్రటరీ జి. జాలయ్య, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. మండలంలోని వివిధ గ్రామాలలో పంచాయితీరాజ్ శాఖ పరిధిలో అమలవుతున్న వివిధ కార్యక్రమాలను ఎమ్మెల్యేకి వివరించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యల పై చర్చించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో జి. రాధాకృష్ణ, వి.శీన య్య, ఆర్. శివకుమార్, డి.కామేశ్వర రావు తదితరులు ఉన్నారు.

## జిల్లా వ్యాప్తంగా పోలీసు కవాతు



**నెల్లూరు క్రైం, జూన్ 13, ప్రభాతవార్త** కేంద్ర సాయుధబలగాలు, స్థానిక పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి జిల్లా వ్యాప్తంగా పలు గ్రామాల్లో గురువారం ఫ్లాగ్ మార్చ్ (పోలీస్ కవాతు) నిర్వహించారు. ఈ కవాతుకు సం బంధించిన వివరాలను జిల్లా ఎస్పి కె. ఆరీఫ్ హాఫీజ్ పత్రికా ప్రకటనలో వెల్లడించా రు. శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా స మస్యాత్మక ప్రాంతాలలో ప్రధాన రహదారు లు, కూడళ్లలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక రోజులుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక డిఎస్పి, సిఐ తదిరుల పర్యవేక్షణలో సమస్యాత్మక ప్రాంతాల్లో కేంద్ర సాయుధ బలగాలతో కవాతు జరిగిందన్నారు. ఎన్నికల కౌంటింగ్ తర్వాత కూడా గ్రామాల్లో హింసకు తావులేకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ మార్చ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, అల్లర్లు, వివాదాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. అల్లర్లు, ఘర్షణ, వివాదాలకు దూరంగా ఉండాలి, స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలందరూ జీవించాలని, అంతేకాకుండా ప్రజలకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పై అవగాహన కల్పిస్తున్నామని ఎస్పి తెలిపారు.

## మంత్రి సత్యప్రసాద్‌ను కలిసిన వింజమూరు నేతలు



**వింజమూరు, జూన్13, ప్రభాతవార్త :** రాష్ట్ర నూతన మంత్రి అనగాని సత్యప్రసాద్ , పరు చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావ్‌లను వింజమూరు మండల టిడిపి నాయకులు కల సి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలి పారు. తెలుగుదేశంపార్టీ అధినేత, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార మహోత్సవంలో నూతన మంత్రిగా సత్యప్రసాద్ ప్రమాణం చేసిన సందర్భంలో గుండెమడకల ఉపసర్పంచ్ చీమల విజయభా స్కర్‌రెడ్డి, టిడిపి నేతలు ఏలూరు రమేష్‌నాయుడు, మలినేని పవన్ నాయుడులు మంత్రిని కలిసి అభినందనలు తెలిపారు.

## ఎమ్మెల్యే ఆనంకు శుభాకాంక్షలు తెలిపిన కాకర్ల



**వింజమూరు, జూన్13, ప్రభాతవార్త :** రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన ఆత్మకూరు ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డిని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గురువారం కలిసి శుభాకాంక్షలు తెలి పారు. ఈసందర్భంగా ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు. నెల్లూరు జిల్లాకు చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు ఆనం రామనా రాయణరెడ్డి, పొంగూరు నారాయణలకు మంత్రి పదవులు దక్కడం సంతోషకరమన్నారు. నెల్లూరు జిల్లా అభివృద్ధి పథంలో నడిచేందుకు వారికి మంత్రి పదవులు రావడం అదృష్టమన్నారు. ముఖ్యంగా ఉదయగిరి అభివృద్ధికి ఆనం, పొంగూరు సహాయ , సహకారాలు ఎంతగానో అవసరమన్నారు.

## మాజీ ఉపరాష్ట్రపతిని కలిసిన కాకర్ల



**వింజమూరు, జూన్13, ప్రభాత వార్త :** మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయు డును గురువారం విజయవాడ లోని స్వర్ణభారత్ ట్రస్ట్‌లో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆయన సతీమణి లక్ష్మీప్రవీణ్, కుమార్తె ధాత్రిలు కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. వెంకయ్య నాయుడు ఆశీస్సులను సురేష్ దంపతులు తీసుకున్నారు. వెనుకబడిన ఉదయగిరి అభివృద్ధికి కృషి చేయాలని వెంకయ్యనాయుడు కోరారు.

# అటకెక్కించిన అమృత పథకం పైలాన్ విధ్వంస ఘటన కేసు!

### విధ్వంసకుల్ని గుర్తించలేమని ఫైల్ మూసివేసిన పోలీసులు !!

### ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పైలాన్ కూల్చినవారిని శిక్షించేనా !!!

**కావలి, జూన్ 13 ప్రభాతవార్త** పోలీస్ అధికారులు అనుకుంటే ఏదైనా చేయగలరని, నందిని పందిని చేసి చూపించగలరని అందుకు నిదర్శనం కావలి అమృత పథకం పైలాన్ విధ్వంసమే దర్పణమని కావలి ప్రజానీకం దుయ్యబడుతోంది. కావలి పట్టణ జాతీయ రహదారిపై కేంద్రం నిధులతో నారా లోకేష్ శంఖుస్థాపన చేసిన 'అమృత పథకం పైలాన్' విధ్వంసం చేసిన వారిని గుర్తించలేమంటూ ఫైల్‌ని మూసివేసిన ఘన చరిత్ర కావలి పోలీస్‌కే దక్కింది. ఎంతో ప్రతిష్టాకరంగా నిర్మించిన పైలాన్ విధ్వంసకుల్ని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం శిక్షించాలని కావలి డిమాండ్ చేస్తోంది. ఈ పైలాన్ విధ్వంసం సంఘటన వివరాలు ఇలావున్నాయి. కేంద్ర మంత్రిగా ముప్పవరపు వెంకయ్యనాయుడు పాలనలో కావలి మున్సిపాల్టీకి వంద కోట్లతో అమృత పథకాన్ని మంజూరు చేశారు. దీనికి సంబంధించి ఆనాటి మంత్రి నారా లోకేష్ అమృత పథకంకు గుర్తుగా కావలి పట్టణ జాతీయ రహదారిపై తహశీల్దార్ కార్యాలయం పక్కన చూపరులను ఆకర్షించేలా అమృత పథకం పైలాన్‌ను నిర్మించారు. ఈ పైలాన్ చుట్టూ ఫెన్సింగ్ కూడా వేశారు. ఈ నేపథ్యంలో వైసిపి పాలనలో అమృత పథకం పైలాన్ ధ్వంసమైంది. 2020 సంవత్సరం ఏప్రిల్ 11వ తేది పైలాన్ విధ్వంసంపై కావలి టు టౌన్ పోలీస్ స్టేషన్‌లో టిడిపి, బిజెపి, ప్రజాసంఘాల నేతలు నిరసనలు వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ విధ్వంసంపై జిల్లా అడిషినల్ ఎస్పీ స్థాయిలో విచారణ కూడా చేశారు. అయితే పైలాన్ విధ్వంసం చేసిన వ్యక్తుల్ని పట్టుకోలేకపోతున్నామని 2023 సెప్టెంబర్ 19వ తేది ఈ ఫైల్‌ని మూసివేసి అటకెక్కించిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విధ్వంసకుల కోసం పోలీసులు గాలిస్తున్నారు అన్న ఊహలలో వున్న టిడిపి, బిజెపి, ప్రజాసంఘాల నేతలకు ఫైల్ మూసివేసిన విషయం తెలుసుకుని అవాక్కయ్యారు. వైసిపి అధికార పార్టీ నేతలతో పోలీస్ అధికారులు, మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారులు, మరికొంత మంది షాడోలు కుమ్మక్కై ఒక పథకం ప్రకారం ప్రణాళిక రూపొందించి ఎంతో అందంగా నిర్మించిన పైలాన్‌ను ధ్వంసం చేశారు. 2020 ఏప్రిల్ 10వ తేది అర్ధరాత్రి కావలి పట్టణంలో వున్న సిసి కెమెరాల కనెక్షన్లను కట్ చేశారు. పోలీస్ అధికారులు, అధికార పార్టీ నేతలు, కొంతమంది షాడోలు అక్కడే వుండి పైలాన్‌ను ధ్వంసం చేశారు. ఈ సంఘటనలో అధికారులు ఎవరికి వారు తప్పించుకునేలా ముందుగా పథకం రూపొందించుకున్నారు. పైలాన్ విధ్వంస శఖలాలు సమీపంలో వున్న మందాటి చెరువులో వేశారు. పైలాన్ స్థలంలో ప్రెస్‌క్లబ్ నిర్మించాలని విధ్వంసం చేసిన మరుసటి రోజు కొంతమంది వ్యక్తుల చేత శంఖుస్థాపన కూడా చేయించారు. ఆ కార్యక్రమంలో అధికార పార్టీ నేతలు, షాడోలు వున్నారు కూడా. అంతేకాకుండా పైలాన్ స్థలంలో ఒక భారీ ఫ్లెక్స్‌ను కూడా ఏర్పాటు చేశారు. ఆ ఫ్లెక్స్‌లో ఆనాడు వున్న జిల్లా కలెక్టర్, డిఎస్పీ, సబ్‌కలెక్టర్, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, ఆనాటి వైసిపి మంత్రులు, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, షాడో ఎమ్మెల్యే మన్నెమాల సుకుమార్‌రెడ్డిల ఫోటోలతో ఏర్పాటు చేశారు. పైలాన్ విధ్వంసం సంఘటన రాష్ట్రంలో ఆనాడు తీవ్ర సంచలనం సృష్టించింది. చర్చనీయాంశానికి దారితీ సింది. పైలాన్ విధ్వంసంపై ఇన్ని ఆధారాలు వుంటే విధ్వంసకుల్ని గుర్తించలేక పోతున్నామని పోలీసులు ముందు అనుకున్న వ్యూహం ప్రకారం ఫైల్‌ని మూసివేసి అటకెక్కించి చేతులు దులుపుకున్నారు. నవ్వి పోదురు గాక నాకేటి సిగ్గు అన్నట్లుగా పోలీసుల తీరు వుందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అటకెక్కించిన పైలాన్ విధ్వంసం ఫైల్ దుమ్ము దులిపి విధ్వంసకులపై, అధికారులపై చర్యలు చేపడుతుందా లేదా అన్నది వేచిచూడాల్సి వుంది.





## బ్రకీద్ నాకు సెంటిమెంట్



**నెల్లూరు, జూన్ 13, ప్రభాతవార్త – వైద్యం** బక్రీద్ అంటే నాకు వ్యక్తిగతంగా సెంటిమెంట్. నేను ఎమ్మెల్యే కాకముందు ఓ రాజకీయ కార్యకర్తగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 141 రోజుల ఇంటింటి మహాపాదయాత్రను ప్రారంభించింది. పవిత్ర ఆ బక్రీదు పర్వదినాన నేను ప్రారంభించిన 141 రోజుల ఇంటింటి మహా పాదయాత్ర నా జీవితంలో మరపురాని, మధురమైన ఘట్టం అని తెలుగుదేశం పార్టీ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. గురువారం నగరంలోని బారాషాహీద్ దర్గాలో బక్రీద్ పండుగ ఏర్పాట్లను నగర కమిషనర్, ఆర్‌డిఓ ఇతర అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించి, సమీక్ష నిర్వహించిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కార్పొరేషన్‌లో కమిషనర్ గ్రామాలలో ఆర్‌డిఓ ఒక చక్కటి బ్లూ ప్రింట్ తయారు చేసి, ఆ యొక్క ఏర్పాట్లు అన్నీ కూడా వేగవంతంగా సాగుతున్నాయి. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. 16వ తేది ఉదయంకల్లా బారాషాహీద్ దర్గాలో బక్రీద్ పండుగ ఏర్పాట్లు అన్ని కూడా పూర్తవుతాయి. ఈద్గా కమిటీ సభ్యులను కూర్చోబెట్టి వారి సలహాలను, సూచనలను తీసుకోవడం జరిగిందని తెలిపారు. కమీషనర్ కూడా ఈద్గా కమిటీ సభ్యులు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా నేరుగా వచ్చి నన్ను సంప్రదించవచ్చని చెప్పినదానికి వారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. బక్రీద్ పర్వదినాన ప్రార్థనలు చేసే ముస్లిం సోదరులకు ఎక్కడా ఏ ఇబ్బంది కలగకుండా, నగరమా, గ్రామమా అని తేడా లేకుండా ఏర్పాట్లలో అధికార యంత్రాంగంతో కలిసి స్థానిక శాసన సభ్యుడిగా అండగా ఉంటా అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు.

## పాఠశాలలకు చేరిన టెస్ట్ బుక్స్, నోట్ పుస్తకాలు

**ఉలవపాడు, జూన్ 13, ప్రభాతవార్త :** కందుకూరు నియోజకవర్గంలోని మండలాలలో స్టూడెంట్ కిట్స్ పాఠశాలలకు 90శాతం మేరకు అందించినట్లు ఉప విద్యాశాఖాధికారి తెలిపారు. టెస్ట్ బుక్స్, నోట్ పుస్తకాలు పాఠశాల ప్రారంభం రోజు విద్యార్థులకు అందజేశారని మిగిలిన స్టూడెంట్ కిట్స్‌లోని మెటీరియల్ వచ్చినప్పుడు వాటిని విద్యార్థులకు అందజేస్తారని తెలియజేశారు. నియోజకవర్గంలోని పాఠశాల హెడ్‌మాస్టర్ పాఠశాలలను సిద్ధం చేసుకుని విద్యా వాతావరణం ఏర్పరుచుకున్నారని తెలియజేశారు.

## ఆదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కల పెంపకం



**ముత్తుకూరు, జూన్13, ప్రభాతవార్త** పర్యావరణ పరిరక్షణ కోసం భూ పునరుద్ధరణ, ఎడారికరణ లేని ప్రాంతంగా మా భూమి, మన భవిష్యత్తు, అనే నినాదంతో ఆదాని ఫౌండేషన్ కృష్ణపట్నం పోర్టు లిమిటెడ్, కృష్ణ పట్నం, ముత్తుకూరు, నారికేళ్లపల్లి, గ్రామపంచాయతీ భాగస్వామ్యంతో జూన్ 5 పర్యావరణ దినోత్సవం ప్రారంభించి గురువారంతో 14వేల మొక్కలు నాటడం పూర్తి చేయడం జరిగింది. కృష్ణపట్నం, ఆర్కాట పాలెం గ్రామంతోపాటు, ముత్తుకూరు గ్రామపంచాయతీల్లోని ఆదాల్‌నగర్, రామలింగాపురం చలివేంద్రం గ్రామాలు నారికేళ్ళపల్లి గ్రామపంచాయతీల్లో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామా ల్లోని గ్రామస్తులు, పంచాయతీలో ఎన్నికైన వార్డు సభ్యులు, ఉపసర్పంచ్‌ల ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, చంద్రశేఖర్, భవానీ శంకర్, మహేంద్ర, కృష్ణ పట్నం గ్రామానికి చెందిన వెంకట్‌రామయ్య, పాండు, అర్కోటపాలెం గ్రామానికి చెందిన పోలయ్య తమ వంతు సహకారాన్ని అందిం చారు. ఆదాని ఫౌండేషన్ హెడ్ రాజేష్ రంజన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. సలీల్ శ్రీవాస్త వ్, ఆదాని కృష్ణపట్నం పోర్టు లిమిటెడ్ పర్యావరణ, ఆరోగ్య, భద్రత విభాగానికి చెందిన వేణుగోపా ల్‌రెడ్డి, హేమ, హేమలత, గోవింద మ్మ, వనజ, గీతారా ణి, సునంద, అరుణ్, షాహుల్, హమీద్, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# తూర్పుపూండ్లలో టీడీపీ, వైసీపీ వర్గీయుల మధ్య ఘర్షణ



## ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ

**సైదాపురం, జూన్ 13, ప్రభాతవార్త** మండల పరిధిలోని తూర్పుపూండ్ల గ్రామంలో బుధవారం రాత్రి టీడీపీ నాయకులు, కార్యకర్తలు విజయోత్సవ సంబరాలు చేసుకుంటున్న క్రమంలో ఆ గ్రామంలోని వైసీపీ, టీడీపీ నాయకులు, కార్యకర్తల మధ్య వివాదం చోటుచేసుకుని ఘర్షణకు దారి తీసింది. దీంతో ఒకరిపై ఒకరు కర్రలతో దాడులు చేసుకోవడంతో ఇరు పార్టీలకు సంబంధించిన కొంత మంది వ్యక్తులకు తీవ్ర గాయాలు అయ్యాయి. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఆ గ్రామంలో పోలీసులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పహారా కాస్తున్నారు. ఈ సందర్భంగా సంఘటన స్థలాన్ని నెల్లూరు జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్ పరిశీలించి విచారణ చేపట్టారు. ఈ దాడి ఘటనలో కొంత మంది వైసీపీకి చెందిన నాయకులు టీడీపీ వాళ్ళు ఏర్పాటు చేసిన డీజే స్పీకర్లను, ట్రాక్టర్లను పెట్రోల్ పోసి తగలబెట్టడంతో ఘటనా స్థలాన్ని ఆత్మకూరు డీఎస్పీ కోటారెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తూర్పుపూండ్ల గ్రామంలోని టీడీపీ నాయకులు బుధవారం రాత్రి విజయోత్సవ సంబరాలు చేయడం జరిగిందని, ఈ క్రమంలో బస్టాండ్ సెంటర్ వద్దకు రాగానే ఏర్పాటు చేసిన డీజే వాహనం రోడ్డుకు అడ్డంగా ఉందని, ఆ వాహనాన్ని పక్కకు తీయాలని వైసీపీ నాయకులు అభ్యంతరం తెలపడంతో ఇరువురి మధ్య ఘర్షణ జరిగింది. ఈ క్రమంలో ఒకరిపై ఒకరు కర్రలతో దాడులు చేసుకోవడం జరిగిందని, దీంతో టీడీపీకి సంబంధించిన ముగ్గురికి, వైసీపీకి సంబంధించిన ఐదు మంది వ్యక్తులకు గాయాలు అయ్యాయని, అందులో ఒకరికి తలపై తీవ్ర గాయాలు అవడంతో పరిస్థితి విషమంగా ఉందని డీఎస్పీ కోటారెడ్డి తెలిపారు. అంతే కాకుండా ఆ ప్రాంతం నుండి వెళ్తున్న డీజే వాహనాన్ని వెంబడించి కొంత మంది పెట్రోల్ పోసి తగలబెట్టారని ఆయన అన్నారు. దీంతో కేసు నమోదు చేసి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవడం జరుగుతుందని డీఎస్పీ కోటారెడ్డి తెలిపారు. ఆయన వెంట రాపూరు సీఐ సుబ్రహ్మణ్యం, సైదాపురం ఎస్సై విజయకుమార్, కండలేరు ఎస్సై కిషోర్, రాపూరు ఎస్సై మాల్యాద్రి, పోలీసులు ఉన్నారు.



## శ్రీచైతన్య యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలంటూ విద్యార్థిసంఘాల ఆందోళన



**నెల్లూరు,జూన్13 ప్రభాతవార్త-విద్య :** జిల్లాలో అనుమతులు లేకుండానే శ్రీచైతన్య పాఠశాలల యాజమాన్యం నూతన శాఖలను ఏర్పాటుచేసి అడ్మిషన్లను ప్రారంబించిందిని దీనిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని విద్యార్థిసంఘనాయకులు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి రామారావును ఆయన కార్యాలయంలో కలిసి ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేవారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్.మస్తాన్, ఎఐఎస్బి రాష్ట్ర అధ్యక్షులు వివిఎస్ చైతన్యలు మాట్లాడుతు నగరంలోని స్థానిక ఆకుతోట పార్ధసారధి నగర్‌లో, అలాగే బొల్లినేని హాస్పిటల్స్ ఎదురుగా శ్రీచైతన్య యాజమాన్యం అనుమతులు లేకుండా సిబిఎస్సీ పేరుతో పాఠశాలలను నిర్మిస్తు_ందన్నారు. ప్రభుత్వ నిభందనలకు పూర్తి విరుద్దంగా నిర్మించిన ఈ పాఠశాలలు అనుమతులు లేకపోయినా అక్రమంగా విద్యార్థుల తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి అడ్మిషన్లను చేయిసు_ందన్నారు. దీనినిపై అనేక మార్లు ఫిరా ్యదు చేసినా నెల్లూరు నగర, రూరల్ విద్యాశాఖ అధికారులు స్పందించక పోగా చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్నారని ఆరోపించారు. అనుమతులు లేకుండా అడి ్మషన్లు నిర్వహిస్తూ విద్యార్థుల భవితవ్యాన్ని అందకారంలోకి నెట్టివేసే ప్రయత్నం శ్రీచైతన్య యాజమాన్యం చేస్తుందని దీనిపై ఉన్నతాధికారులు స్పందించకుండే విద్యార్థి సంఘాలను ఏకం చేసి ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివం, వర ్మ, అల్తాఫ్, మౌళి తదితరులు పాల్గొన్నారు.

## నందవరంలో ఉపాది పనులు తనిఖీ



**మర్రిపాడు,జూన్13,ప్రభాతవార్త :** మండలంలోని నందవరం గ్రామంలో జరుగుతున్న మహాత్మాగాంధీ జాతీయ ఉపాదిహామీ పనులను స్థానిక ఎపిఓ పి.వెంకటనారాయణ గురువారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కొలతల ప్రకారం పనులు పూర్తిచేసి ప్రభుత్వం ప్రకటించిన దినసరి కూలి 300 రూపాయలను పొందాలని ఉపాది హామీ కూలీలకు సూచించారు. జాబ్‌కార్డులో ఒకరిపేర్లు మరొకరు రాకూడదు అన్నారు. వేసవి దృష్ట్యా ఉదయం 6నుండి 11లోపు పనులు పూర్తిచేసుకోవాలని కోరారు. పనిప్రాంతంలో కూలీలకు అన్ని విధాలుగా సౌకర్యాలతోపాటు మెడికల్ కిట్‌లు, టెంట్లు అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. మర్రిపాడు మండల పరిధిలో ఉన్న అన్ని పంచాయతీల ఎస్సీ,ఎస్టీలతోపాటు ఉపాది జాబ్‌కార్డు ఉన్న వారు ఉపాది పనులకు రావాలని ఉపాది నగదు జమ కొరకు పోస్టాఫీసులో ఉపాదిహామీ కూలీకి వచ్చే ప్రతి ఒక్కరూ అకౌంట్ ఓపెన్ చేయాలని అందులో మీ నగదు సురక్షితంగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ షేక్ ఖాదర్‌బాషా, ఉపాది కూలీలు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీల తొలగింపు పై పోలీసులకు ఫిర్యాదు




**అనంతసాగరం,జూన్13,ప్రభాతవార్త :** మండలంలోని లక్కరాజుపల్లిలో ఫ్లెక్సీలు చించివేశారని తెలుగుదేశం పార్లమెంట్ తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి కమ్మ ప్రభాకర్‌నాయుడు అనంతసాగరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా కమ్మ ప్రభాకర్‌నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఆత్మకూరు ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డిలు ప్రమాణ స్వీకారం సందర్భంగా రేవూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను ఆ గ్రామానికి చెందిన కొందరు వైసిపి వర్గీయులు చించివేసి బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. ఈవిషయమై అనంతసాగరం పోలీసులను ఆశ్రయించినట్లు ఆయన తెలిపారు. బాధు ్యలపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దృష్టికి తీసుకెళతామని ఆయన తెలిపారు

## 16న జిల్లా ఆర్చరీ జట్ల ఎంపికలు

**నెల్లూరు, జూన్ 13 ప్రభాతవార్త-విద్య :** ఈనెల22 నుండి విజయవాడలోని శాతవాహన కళాశాలలో నిర్వహించనున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మినీ అండర్15,అండర్-13,అండర్-10 బాలబాలికల ఇండియన్ రౌండ్, రికర్వ్‌రౌండ్ , కాంఫౌండ్‌రౌండ్, ఆర్చరీ చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొనే నెల్లూరు జిల్లా జట్ల ఎంపికలను ఈనెల 16న నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడాప్రాంగణంలో ఉదయం 9 గంటల నుండి నిర్వహించనున్నామని జిల్లా అచ్చరీ అసోసియేషన్ కార్యదర్శి పావురాల వేణు పేర్కొన్నారు. పై ఎంపికల్లో పాల్గొన దలచిన క్రీడాకారులు వారి వారి ఆధార్, వయస్సు ధృవీకరణ పత్రాలతో ఎంపికలకు హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు 9441055334 నెంబర్‌కు కాల్ చేయ్యాలని కోరారు

## వికలాంగులపాఠశాలకు 18 లక్షల విలువైన వ్యాన్ బహుకరణ





**కందుకూరు జూన్ 13, ప్రభాతవార్త :** కందుకూరు పట్టణంలోని స్వర్ణ స్వయంకృషి మానసిక వికలాంగుల పాఠశాలకు ఎల్లయిసీ గోల్డెన్ జూబ్లి పౌండేషన్ వారు రూ.18,20,710ల విలువైన స్కూలు వ్యాన్‌ను బహుకరించారు. ఈ మేరకు గురువారం కందుకూరు ఎల్లయిసీ కార్యాలయ ప్రాంగణంలో (లైఫ్ ఇన్సూరెన్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా)సీనియర్ డివిజనల్ మేనేజర్ బి.ప్రసాదరావు,మార్కెటింగ్ మేనేజర్ క్రిష్ణమూర్తి, ఎల్లయిసీ కందుకూరు బ్రాంచ్ మేనేజర్ కాంతారావుల చేతుల మీదుగా ఈ వాహనాన్ని స్కూల్ కరస్పాండెంటు ఎస్.సుబ్బారెడ్డికి అందచేశారు.ఇందుకు సుబ్బారెడ్డి దాతలకు అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.

## ఈదూరు రామకృష్ణారెడ్డిని పరామర్శించిన సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



**ముత్తుకూరు, జూన్ 13, ప్రభాతవార్త :** సర్వేపల్లి మాజీశాసనసభ్యులు ఈదూరు రామకృష్ణారెడ్డి సతీమణి ఈదూరు రుక్మిణమ్మ మే 22న స్వర్గస్తులైయ్యారు. గురువారం ముత్తుకూరు మండలంలోని ఈదూరు నివాసం వద్ద ఆమె ఉత్తరక్రియల్లో పాల్గొని ఈదూరు రామకృష్ణారెడ్డి ని పరామర్శించి ధైర్యం చెప్పారు.ఆ కుటుంబానికి ఎళ్లవేళలా అండగా ఉంటానని టిడిపి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. ఆయన వెంట ఈదూరు రామ్మోహన్‌రెడ్డి,బొమ్మి సురేంద్ర,మండల పార్టీ అధ్యక్షులు పల్లంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, మల్లికార్జునయాదవ్,మునిరెడ్డి,కొత్తపల్లి రమేష్‌శర్మ,మునుకూరు రవికుమార్‌రెడ్డి,బాలకృష్ణారెడ్డి, అక్కయ్యగారి ఏడుకొండలు,బొలిగర్ల శ్రీనివాసులు,రాగాల శివకృష్ణ,వేకుల్ల కొదండరామయ్య,మామిడాల శ్రీనివాసులు, పసుపులేటి గోవిందయ్య,పేనుబాక కృష్ణారెడ్డి,భాస్కర్‌రెడ్డి,దాసరి శివప్రసాద్,నన్నం దీనయ్య,పైనాపురం సర్పంచ్ విజయకుమార్,పల్లికొండ సీనయ్య,శంకర్,కాంతారావు,బొబ్బేపల్లి వెంకయ్య,మధుసూధన్ తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రిగా చంద్రబాబు భాధ్యతలు స్వీకరించడంతో సంబరాలు



**సిద్దవరం(రాపూరు),జూన్13ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు పదవీ భాధ్యతలు స్వీకరించడంతో గురువారం సాయంత్రం రాపూరు మండలంలోని సిద్దవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల యువనాయకుడు మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంభరాలు నిర్వహించారు. పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, యువనాయకుడు చెన్ను అశోక్ రెడ్డిల ఆదేశాలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాగంగామండల తెలుగుదేశం పార్టీ నాయకులు నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి పర్యవేక్షణలో పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి, కేక్ కట్ చేసి నాయకులు సంబరాలు నిర్వహించారు. నాయకులకు కార్యకర్తలకు కేక్ పంచి పెట్టారు. ఈ సందర్భంగా నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి,మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు,రాష్ట ఉప ముఖ్యమంత్రిగా పదవీ భాధ్యతలు స్వీకరించిన కొణిదల పవన్ కళ్యాణ్ గారి నేతృత్వంలో రాష్టం మరింతగా అభివృద్ధి చెందుతుందని వారు తెలిపారు. వెంకటగిరి నియోజకవర్గం చరిత్రలో మూడు సార్లు ఎమ్మెల్యేగా చేసిన ఘనత డైనమిక్ ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణకే దక్కిందన్నారు. కురుగోండ్ల రామకృష్ణ వెంకటగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధిపదంలో నడిపిస్తారన్నారు. ఆత్మకూరు ఎమ్మెల్యేగా గెలుపొంది, రాష్ట మంత్రిగా 6వ సారి భాధ్యతలు స్వీకరించిన ఆనం రామనారాయణ రెడ్డి,జిల్లాను అభివృద్ధి పనులలో పరుగులు తీయిస్తారని వారు తెలిపారు. వీరందరికి అభినందనలు తెలుపుతూ సంభరాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ యంపీపీలు ఇసళ్ళ సూర్యప్రకాష్,కానగల పెంచలయ్య,నాయకులు మూరంరెడ్డి నిరంజన్ రెడ్డి, పఠాన్ ఖాన్ భాషా, పెద్ద ఎత్తున పార్టీ నాయకులు,కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయండి



**కావలి రూరల్, జూన్ 13 ప్రభాతవార్త :** వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా శుక్రవారం కావలి ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి విజయవంతం చేయాలని స్వచ్ఛంద సంస్థల బాధ్యులు తెలిపారు. గురువారం కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్‌ని వారు కలిసి రక్తదాన శిబిరానికి ఆహ్వానించారు. అనంతరం వి ఫౌండేషన్, రహీం ఛారిటబుల్ ట్రస్ట్, ప్రియదర్శిని మహిళా మండలి, గుడ్‌మెన్స్ ఛారిటబుల్ ట్రస్ట్, టైం టు హెల్ప్ ట్రస్ట్, ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం నిర్వాహకులు మాట్లాడారు. రక్తదాన శిబిరం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో రక్తదాతలు విరివిగా పాల్గొని రక్తదానం చేసి రక్తం దొరకక ప్రాణాలు పోతున్న వారిని కాపాడాలని కోరారు.

## ప్రజా ఫిర్యాదుల అర్జీలు స్వీకరణ



**ఉలవపాడు, జూన్ 13, ప్రభాతవార్త :** కందుకూరు నియోజకవర్గం ఉలవపాడు మండలం ఉలవపాడు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని ఎంపీడీఓ ఎన్.విజయ అధ్యక్షతన ఎమ్మార్వో చంద్రశేఖర్‌రెడ్డి అర్జీల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొని మండలంలోని ప్రజలకు ఉన్న సమస్యలను అర్జీల రూపంలో తీసుకొని కొన్ని సమస్యలను తక్షణమే పరిష్కరిస్తూ కొన్ని సమస్యలను ఉన్నతాధికారులకు తెలియజేస్తూ వీటికి తక్షణ పరిష్కారాలు చూపాలని వారికి తెలియజేస్తూ ప్రజా ఫిర్యాదుల అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని ఉదయం 10గంటల నుండి 2గంటల వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు అందరూ పాల్గొని వారి వాఇ శాఖలకు వచ్చిన అర్జీలను పరిశీలించి తక్షణ పరిష్కారం చూపుతామని వారు అర్జీ దారులకు తెలియజేశారు.

## ఎమ్మెల్యే ఇంటూరిని కలిసిన ఉపవిద్యాశాఖాధికారి




**ఉలవపాడు, జూన్ 13, ప్రభాతవార్త :** కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును కందుకూరు ఉప విద్యాశాఖాధికారి ఎంవీవీ ప్రసాదరావు, మండల విద్యాశాఖాధికారి కే.సుబ్బారెడ్డి, ఏవీ రావులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేశారు.

## గొర్రెను వెతుకుతూ వెళ్లిన వ్యక్తి బావిలో పడి మృతి



**ఉదయగిరి,జూన్13,ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని శకునాలపల్లి గ్రామంలో హృదయ విదారక సంఘటన జరిగింది.శకునాలపల్లి గ్రామానికి చెందిన ఈర్ల వెంకటయ్య గొర్రెలు మేపుకుని జీవనం సాగించే వాళ్ళు బుధవారం సాయంత్రం యధావిధిగా గొర్రెలను మేపుకుని ఇంటికి వచ్చిన ఆయనకు అందులో కొన్ని గొర్రెలు కనపడకుండా పోయినట్లు గమనించి వాటిని వెతుకుతూ వెళ్లిపోయాడు. ఎంతకూ తిరిగి రాకపోవడంతో ఆందోళనపడిన కుటుంబసభ్యులు ఆయనను వెతుక్కుంటూ వెళ్ళగా ఒక బావి దగ్గర ఆయన విడిచిన చెప్పులు కనిపించి పోలీసు వారికి సమాచారాన్ని అందించారు.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మోటార్ పంపులు ఉపయోగించి బావిలోని నీటిని తోడి చూడగా ఈర్ల వెంకటయ్య నీట మునిగి చనిపోయి ఉండడం గమనించి ఆయనను బయటకు తీసి కేసు నమోదు చేసిన పోలీసులు పోస్టార్టం నిమిత్తం శవాన్ని ఉదయగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

## ఒక్కరోజులోనే హామిలు నెరవేర్చిన సి ఎం



**చేజర్ల జూన్ 13 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవి ప్రమాణస్వీకారం చేసిన అనంతరం కేవలం 24 గంటలు గడవకముందే తాను ఇచ్చిన హామిలను నెరవేర్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,5 హామిలపై సంతకాలు చేయడంపై చేజర్ల మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్‌నాయకులు అచ్చాల నారాయణరెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన గురువారం మాట్లాడుతు మొదట డిఎస్‌సి మొదటి హామి,రెండవ హామి ల్యాండ్ టైటిల్‌యాక్ట్ చట్టం రద్దు చేయడం, మూడవ హామి పెన్షన్ పెంపుదల 3 వేల నుండి 4 వేలు, 4వ హామి అన్నాక్యాంటన్‌లు పునరుద్ధించడం,5 వహామి నైపుణ్యగణణనపై సంతకం చేయడం హర్షంచదగ్గ విషయమని తెలిపారు. చంద్రబాబునాయుడు బాద్యతలు చేపట్టిన సందర్భంగా ల్యాండ్‌టైటల్ యాక్ట్ రద్దు చేయడంతో రైతులలో ఆనందోత్సహాలు వెల్లివెరిస్తున్నాయి.గత కొంత కాలంగా రైతులు ల్యాండ్ టైటిల్ యాక్ట్ వల్ల తమ భూములు ఏమౌతాయోనని భయాందోళనకు గురైయ్యారు. ఎన్నికలలో ఇచ్చిన హామిలలో చంద్రబాబు నాయుడు హామిలు అమలు చేయడంతో ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు అవుతుండడం పట్ల రైతు కుటుంబాలలలో ఆనందం వ్యక్తం చేస్తున్నాయి.

## చైర్మన్ పదవికి రాజీనామా



**కోవూరు, జూన్13ప్రభాతవార్త :** కోవూరుకు చెందిన సీనియర్ వైసీపీ నేత దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి గురువారం జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పదవికి , రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యుని పదవికి రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాల దృష్ట్యా తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన రాజీనామా పత్రంలో పేర్కొన్నారు. ఈ మేరకు తన రాజీనామా పత్రాన్ని తాడేపల్లి సచివాలయ వ్యవసాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శికి పంపారు. గత రెండు సంవత్సరాలుగా ఆయన ఈ పదవుల్లో కొనసాగుతున్నారు.

# విషజ్వరాలతో అల్లాడుతున్న దాసరపల్లి వాసులు



**ఉదయగిరి,జూన్13,ప్రభాతవార్త :** ఉదయగిరి మండలం దాసరిపల్లి గ్రామంలో ఈ మధ్య కురిసిన వర్షాలకు నిలువ ఉన్న నీరు వల్ల దోమలు ఎక్కువయి ప్రజలకు విష జ్వరాలు వచ్చాయని స్థానికి గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు.సంబంధిత పంచాయతీ అధికారులు ఆరోగ్యశాఖ సిబ్బంది నివారణ చర్యలు పట్టించుకోకపోవడంతో ప్రజలకు విషజ్వరాలు సోకి తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు.ఎక్కడ చూసిన మురుగు నీటితో గ్రామం మొత్తం అపరిశుభ్రంగా ఉందని,విషజ్వరాలకు వృద్ధులు,పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ఇప్పటికైనా సంబంధిత ఆరోగ్యశాఖ పంచాయతీ అధికారులు వెంటనే చర్యలు చేపట్టి నివారణ చర్యలు చేపట్టాలని వారు సూచించారు.

## శేషసాయి మందిరంలో కళ్యాణ వేదికకు భూమి పూజ



**బిట్రగుంట, జూన్ 13 ప్రభాతవార్త :** బోగోలు మండలంలోని పాతబిట్రగుంటలో శ్రీ షిర్డీ శేషసాయి మందిర ప్రాంగణంలో గురువారం దాతల సహకారంతో నిర్మిచే కళ్యాణవేదికకు భూమి పూజ నిర్వహించినట్లు మందిర వ్యవస్థాపక అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం తెలిపారు. ఈ కళ్యాణ వేదిక వచ్చే నెల 21 లోగా నిర్మాణం పూర్తి చేసుకుంటుందని దీనివల్ల నిరుపేదలు వివాహాలు నిర్వహించుకోవాలంటే ఎలాంటి రుసుం లేకుండా వారికి అందుబాటులోకి తేవాలన్నదే తమ ఉద్దేశమని తెలిపారు. తొలుత సాయి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి గణపతి పూజ, మండపారాదన అనంతరం భూమి పూజ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.వెంకటేశ్వర్లు, మహేంద్రతేజ, చక్రపాణి, బ్రహ్మానందం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## శీలం కోటేశ్వరరావు నేత్రదానం



**కావలి, జూన్ 13 ప్రభాతవార్త :** కావలి పట్టణం పుల్లారెడ్డినగర్‌కు చెందిన శీలం కోటేశ్వరరావు(86) వృద్ధాప్యంతో మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులు ఆయన నేత్రాలను దానం చేశారు. ఈ సందర్భంగా ఆయన కుమారుడు, పంచాయతీరాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శీలం విశ్వేశ్వరరావు మాట్లాడారు. తన తండ్రి కోటేశ్వరరావు నేత్రదానంపై పూర్తి అవగాహన కలిగి వుండేవారన్నారు. గతంలో తమ తల్లి చెంగమ్మ మరణించినప్పుడు కూడా ఆమె నేత్రాలను దానం చేయించారన్నారు. ఇప్పటికి తమ కుటుంబంలో ఏడుగురు మరణానంతరం నేత్రదానం చేశారన్నారు. కావలి రెడ్‌క్రాస్ ద్వారా ఇది 133వ నేత్రదానమని కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డాకారపు రవిప్రకాష్ తెలిపారు. నెల్లూరు మోడరన్ ఐ బ్యాంక్ సిబ్బంది కోటేశ్వరరావు కార్నియాలను సేకరించారు.

## గడ్కరిని కలిసిన యశ్వంత్



**నెల్లూరు, జూన్ 13, ప్రభాతవార్త – వైద్యం :** భారత ప్రభుత్వంలో రోడ్డు రవాణా, హైవేల మంత్రి నితిన్ గడ్కరీని ఢిల్లీలోని గడ్కరి నివాసంలో భారతీయ జనతా పార్టీ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్ సింగ్ ఆయనని గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా రాజకీయాల గురించి ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నట్లు సమాచారం.

## ఎన్టీఆర్ సెంటర్ నామకరణం



**నెల్లూరు, జూన్ 13, ప్రభాతవార్త – వైద్యం :** ఏసీ నగర్ అల్లం టీ సెంటర్‌ని, ఎన్టీఆర్ సెంటర్‌గా నామకరణం చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం ఈ సందర్భంగా పార్టీ జండాను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆవిష్కరించి ఆ సెంటర్‌కు ఎన్టిఆర్ సెంటర్ అని పేరు పెట్టిన బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆనంద సమయంలో ప్రప్రథమంగా నగరంలోనే మొదటి జండాను 14వ డివిజన్‌లో ఆవిష్కరించామని, నారాయణ అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా జండా ఆవిష్కరించి, అల్లం టీ సెంటర్ అని పిలిచే ఈ సెంటర్‌కు ఎన్టీఆర్ సెంటర్ అని నామకరణం చేయడం గర్వంగా ఉందని తెలిపారు. పార్టీ విజయం కోసం కష్ట పడ్డ ప్రతి తెలుగుదేశం కార్యకర్తను ఇబ్బంది పెట్టిన వైసిపి వారిని ఐదింతలు ఇబ్బంది పెడతామని హెచ్చరించారు. నారాయణ నెల్లూరు నగర అభివృద్ధికి గతంలో మంత్రిగా రూ. 5 వేల కోట్లు వెచ్చించారని, ఇప్పుడు మరలా మంత్రిగా చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ నగరాలకు దీటుగా అభివృద్ధి చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకొని ఉన్నారని, నెల్లూరు నగర అభివృద్ధి ప్రజా సంక్షేమమే తెలుగుదేశం అజెండా అని పేర్కొన్నారు. నగర అభివృద్ధితో పాటు పార్టీకి కష్టపడ్డ ప్రతి కార్యకర్తను గుర్తించి వారు సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తానే మస్తాన్, 14వ డివిజన్ అధ్యక్షుడు పసుపులేటి మల్లికార్జున రావు, ప్రధాన కార్యదర్శి సుభాన్ భాషా, ఉపాధ్యక్షుడు ఎల్లమందరెడ్డి, అంచురు శ్రీనివాసులు నాయుడు, అంచురు జానకి, ఆకుల హనుమంతరావు, పెనుబర్తి సాయి, శ్రీ కృష్ణ, సుజన్, పెంచల్ చౌదరి, ప్రవీణ్, గౌసియా, సుగుణమ్మ, గోపాల్ నాయుడు, శీలం మల్లికార్జున, పావురాల రమేష్, మోహన్ రావ్, సుధాకర్ నాయుడు, పెద్ద ఎత్తున స్థానికులు పాల్గొన్నారు.

## ప్రశాంతిరెడ్డిని కలుస్తున్న ఆ నియోజకవర్గ ప్రజలు



**నెల్లూరు, జూన్ 13, ప్రభాతవార్త – వైద్యం :** తెలుగుదేశం పార్టీ కోవూరు శాసనసభ సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని కలిసేందుకు నాయకులు, ప్రజలు భారీగా తరలివస్తున్నారు. ఈ తరుణంలో నెల్లూరులోని మాగుంట లేఔట్‌లో ఉన్న విపిఆర్ నివాసం కోలాహలం నెలకొంది. గురువారం కొడవలూరు మండలం రెడ్డి పాలెం, మానేగుంటపాడు గ్రామాలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. పుష్పగుచ్చాలు అందించి శాలువాలతో సత్కరించారు. కోవూరు ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలుపొందిన ప్రశాంతిరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రశాంతి రెడ్డి నాయకులను, కార్యకర్తలను అభినందించారు. ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేశారని, వారి సహకారంతో గెలుపు సాధ్యమైందన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, జూన్13ప్రభాతవార్త :** పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యాబుద్దులు అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను, వాటి పరిధిలో ఉన్న తల్లిదండ్రులు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో జ్యోతి అన్నారు. కోవూరులోని సత్రం వీధి , తదితర ప్రాంతాల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను గురువారం ఆమె ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ కేంద్రాల్లో చిన్నారులకు ఆట, పాటలతో కూడిన విద్యా విధానాన్ని అందజేస్తున్నామన్నారు. అదేవిధంగా ప్రతిరోజూ చిన్నారులకు పాలు, గుడ్డుతో పాటు బలవర్ధకమైన పౌష్టికాహారం కూడా కేంద్రంలోనే అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా కేంద్రాల పరిధిలోని గర్భవతులకు, బాలింతలకు కూడా బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని వారికి అందజేయడం జరుగుతుందన్నారు. కేంద్రాల్లో పనిచేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు కూడా వారి వారి పరిధిలో మూడు సంవత్సరాలు దాటిన చిన్నారులను కేంద్రాల్లో చేర్పించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ఉన్నారు.

## ఎమ్మెస్సార్ గిరిజన కాలనీలో లోఓల్టేజి సమస్య పరిష్కరించాలి
### సీపీఎం డిమాండ్




**గుడ్లూరు, జూన్ 13, ప్రభాతవార్త :** గుడ్లూరు ఎమ్మెస్సార్ గిరిజన కాలనీలో లోఓల్టేజి సమస్యతో ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని వెంటనే లోఓల్టేజి సమస్యను పరిష్కరించాలని సీపీఎం గుడ్లూరు నాయకులు జి.వెంకటేశ్వర్లు కొట్టే వెంకయ్య, జి.స్టాలిన్, జి.రాజేష్ అధికారులను డిమాండ్ చేశారు. గురువారం నాడు సీపీఎం ప్రతినిధి బృందం ఎమ్మెస్సార్ గిరిజన కాలనీని సందర్శించింది. ఈ సందర్భంగా గిరిజనులు సీపీఎం బృందానికి తమ సమస్యలను వివరించారు. ప్రధానంగా మాకు సీపీఎం కృషి ఫలితంగా స్తంభాలు మరియు వైర్లు లాగారు. కరెంట్ అధికారులకు సీపీఎం వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. లో ఓల్టేజి కారణంగా సక్రమంగా కరెంట్ లేని కారణంగా అనేక రకాలుగా ఇబ్బందులకు గురి అవుతున్నామన్నారు. రాత్రిలందు తిరగాలంటే చాలా కష్టంగా ఉందని, గతంలో కొంత మందికి పాములు తేళ్లు కరిచి ఆసుపత్రుల పాలై వేలల్లో డబ్బులు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వెలిబుచ్చారు. కావున మాకు నిరంతరం కరెంటు వచ్చే ఏర్పాటు చేయాల్సిందిగా సీపీఎం బృందాన్ని వాళ్లు వేడుకున్నారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు మాట్లాడుతూ ఎమ్మెస్సార్ గిరిజన కాలనీలో త్రీఫేస్ ఏర్పాటు చేసి, ట్రాన్స్‌ఫారం బిగించి గిరిజనులకు నిరంతరం విద్యుత్ సౌకర్యం కలగజేయాల్సిందిగా అధికారులను, ప్రభుత్వానినన డిమాండ్ చేశారు. అలానే రేషన్ కార్డులు, పెన్షన్‌లు, ఆధార్ కార్డులు లేని కారణంగా కొంత మంది గిరిజనులు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే వీటిని కూడా పరిష్కారం చూయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కన్వీనర్ జి.వెంకటేశ్వర్లు, సీపీఎం గుడ్లూరు శాఖ కార్యదర్శి కొట్టే వెంకయ్య, జి.స్టాలిన్, ఎర్రప్రగడ, ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు గడ్డం రాజేష్, స్థానిక గిరిజనులు రావూరి మాల్యాద్రి, వెంకయ్య, దుర్గ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## కేరింగ్ హ్యాండ్స్ వృద్ధుల ఆశ్రమంలో న్యాయ విజ్ఞాన సదస్సు




**నెల్లూరు టౌన్, జూన్ 13, ప్రభాత వార్త :** నెల్లూరు నగరంలోని హరినాథపురంలో ఉన్న కేరింగ్ హ్యాండ్స్ వృద్ధుల ఆశ్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే.వాణి ఆధ్వర్యంలో గురువారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆమె మాట్లాడుతూ సీనియర్ సిటిజన్, తల్లిదండ్రుల రక్షణ మరియు పోషణ తల్లిదండ్రులను కుటుంబంలోని ఇతర వయోవృద్ధులను వృద్ధాప్యంలో నిర్లక్ష్యం చేయడం చట్టరీత్యా నేరమని ఆమె పేర్కొన్నారు. చిన్నతనం నుండి పిల్లలను తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మంచి భవిష్యత్తును ఇస్తారని అలాంటి తల్లిదండ్రులను వృద్ధాప్యంలో విస్మరించడం తగదని ఆమె హితవు పలికారు. వృద్ధాప్యంలో ఇలాంటి వారి రక్షణ కోసం 2007 సంవత్సరంలో తల్లిదండ్రుల, సీనియర్ సిటిజెన్ల పోషణ కోసం సంక్షేమ చట్టం అమలులోకి వచ్చిందని తెలిపారు. ఆశ్రమంలోని వృద్ధులతో జడ్జిలపై చర్చ జరిపారు. ఇక్కడ ఉన్న సౌకర్యాలు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవచ్చని సూచించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులకు అందరికి అరటి పండ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ షాదిక్, ఆశ్రమ నిర్వాహకులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఐసీడీఎస్ జిల్లా పీడీ కార్యాలయంలో అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్




**నెల్లూరు టౌన్ ,జూన్ 13, ప్రభాతవార్త :** అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య, డిస్ట్రిక్ లెప్రసీ ఎయిడ్స్ అండ్ టీబీ ఆఫీసర్ డాక్టర్ ఎస్కే ఖాదర్ వలి, ఐసీడీఎస్ జిల్లా ప్రాజెక్టు డైరక్టర్ హేన సుజన్ ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా ప్రాజెక్టు డైరక్టర్ కార్యాలయం నందు గురువారం అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, డిస్ట్రిక్ లెప్రసీ ఎయిడ్స్ అండ్ టీబీ ఆఫీసర్ ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరక్టర్ హేన సుజన్ మాట్లాడుతూ ఎవరైతే ఆరు క్రైటీరియాలకు అర్హత కలిగి ఉంటారో వారందరూ కూడా అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ వేసుకోవాలని, ఆరు క్రైటీరియాల గురించి క్లుప్తంగా అంగన్‌వాడీ టీచర్లకు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లకు సలహాలు, సూచనలు అందజేశారు. క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా 60 సంవత్సరాలు నిండిన వారికి అలాగే 18 సంవత్సరాలు పైబడిన వారిలో షుగర్ వ్యాధితో బాధపడుతున్న వారిని అర్హులుగా పరిగణిస్తూ బీసీజీ వ్యాక్సినేషన్ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ అబ్జర్వర్ శశికాంత్, ఐసీడీఎస్ నెల్లూరు అర్బన్ సీడీపీఓ అనురాధ, టీబీ నివారణ సిబ్బంది, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## లోక్ సత్తా నేతను కలిసిన భూపేష్‌రెడ్డి



**కోవూరు, జూన్13ప్రభాతవార్త :** లోక్ సత్తా పార్టీ నేత, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డాక్టర్ జయప్రకాష్ నారాయణను గురువారం గునుపాటి ఫౌండర్ సీఈవో జి.భూపేష్‌రెడ్డి స్వయంగా కలిసి రైతులకు సంబంధించిన పలు విషయాలపై ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా భూపేష్‌రెడ్డి వ్యవసాయంలో జరుగుతున్న నూతన మార్పులు రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ఎఫ్ఈవోల ద్వారా తాము చేస్తున్న పలు విషయాలపై ఆయనతో చర్చించారు. అదేవిధంగా ప్రస్తుతం వ్యవసాయ రంగంలో వస్తున్న వినూత్న మార్పులపై యువతకు ఏ విధమైన మెళుకువలు నేర్పిస్తే అభివృద్ధి పథంలో నడిపించవచ్చో అనే విషయాలను కూడా ఈ సందర్భంగా ఆయన చర్చించారు. దీనిపై జయప్రకాష్ నారాయణ స్పందిస్తూ ఫౌండేషన్ ఆఫ్ డెమక్రెటిక్ రిఫామ్స్ ద్వారా తాము పూర్తి సహకారం కూడా అందిస్తామన్నారు. అదేవిధంగా వ్యవసాయ రంగంలో ఏ విధమైన మార్పులు చేస్తే రైతులకు మేలు జరుగుతుందో అనే విషయాలపై కూడా తాము ప్రత్యేక దృష్టి సారిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. భూపేష్‌రెడ్డి చేస్తున్న ఈ కార్యక్రమాలపై చర్చించిన తర్వాత జయప్రకాష్ నారాయణ .. భూపేష్‌రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.

## బిట్రగుంటలో రైల్వే రిజర్వేషన్ కౌంటర్‌ని ప్రైవేటీకరణ మానుకోవాలి



**బిట్రగుంట, జూన్ 13 ప్రభాతవార్త :** బిట్రగుంట రైల్వే స్టేషన్‌లో వున్న బుకింగ్ కార్యాలయాన్ని, రిజర్వేషన్ కౌంటర్‌ను ప్రైవేటీకరణ తగదని బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ అధ్యక్షులు షేక్ నూరుద్దీన్ తెలిపారు. రిజర్వేషన్ కౌంటర్ ప్రైవేటీకరణను అడ్డుకుంటామని హెచ్చరించారు. టెండర్ ప్రక్రియకు ఎవరు ముందుకు రా కపోవడంతో రైల్వే శాఖ రిజర్వేషన్ కౌంటర్‌ని కొనసాగిస్తూ వస్తుందని తెలిపారు. అయితే కొత్తగా ఒక వ్యక్తి వచ్చి టెండర్ వేసిన పక్షంలో రిజర్వేషన్ కౌంటర్‌ను తొలగించి ప్రైవేట్ వారికి జనరల్ టికెట్ మాత్రమే అమ్మే విధంగా రైల్వే శాఖ నిర్ణయం తీసుకుందని తెలిపారు. కోట్ల రూపాయల ప్రజాధనంతో రైల్వే స్టేషన్‌లో రూపురేఖలు మార్చి వున్న సౌకర్యాలను తొలగించడం ఎంతవరకు సబబు అని బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రశ్నిస్తున్నారని తెలిపారు. బిట్రగుంట రైల్వే అభివృద్ధి కొరకు టెండర్ ప్రక్రియ మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## కేజీబీవీలో ఇంటర్‌లో సీట్లు ఖాళీ

**కందుకూరు జూన్ 13, ప్రభాతవార్త :** కందుకూరు పట్టణంలోని కస్తూరిబా గాంధీ విద్యాలయంలో ఇంటర్ ఎంపీసీలో సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఆసక్తి, అర్హత గల విద్యార్థినిలు ధరఖాస్తు చేసుకోవాలని ప్రత్యేక అధికారి వి.స్వాతి ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు ఈ 9666092091 నంబరులో సంప్రదించాలని సూచించారు.

## బీసీజీ వ్యాక్సినేషన్ సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, జూన్ 13, ప్రభాతవార్త :** 60 సంవత్సరాలు పైబడిన వారు బీసీజీ వ్యాక్సినేషన్ వేయించుకోవడం వలన వారిలో రోగనిరోధక శక్తి మరింత పెరుగుతుందని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఇర్ఫాన్ తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రాల్లో గురువారం 522 మందికి ఈ వ్యాక్సినేషన్ వేయడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న అన్ని ఆరోగ్య ఉప కేంద్రాల్లో ఈ బీసీజీ వ్యాక్సినేషన్‌ను ప్రతి గురువారం వేయడం జరుగుతుందని, దీనిని వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి



**కోవూరు, జూన్ 13 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులు పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఈవోపీఆర్డీ నాగూర్‌వలి అన్నారు. కోవూరు మండలం పాటూరు పంచాయతీ పరిధిలో జరుగుతున్న పారిశుధ్య పనులను గురువారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజలు కూడా చెత్తా చెదారాలను కాలువల్లోనూ, ఎక్కడంటే అక్కడ పడవేయకుండా పంచాయతీ ఏర్పాటు చేసిన చెత్త కుండీలను ఉపయోగించుకోవాలన్నారు. అదేవిధంగా పంచాయతీకి చెల్లించాల్సిన ఇంటి పన్ను, కుళాయి పన్నులను సకాలంలో చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రసాద్‌రావు ఉన్నారు.

## సంబరాలు జరుపుకున్న తెలుగు తమ్ముళ్లు



**కోవూరు, జూన్13ప్రభాతవార్త :** కోవూరు మండలం పెద్ద పడుగుపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఐదు ఫైళ్లపై సంతకాలు చేయడాన్ని పురస్కరించుకుని పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ 2024 సంవత్సరం నుంచి ఈ ఐదేళ్ల పాటు ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రజలు తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టారన్నారు. రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో మరింత వేగవంతంగా అభివృద్ధి పనులు సాగుతాయని ఈ సందర్భంగా వారు ధీమా వ్యక్తం చేశారు. గత ఐదేళ్లుగా రాష్ట్రాన్ని వైసీపీ ప్రభుత్వం అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేశారని, దీనిని గమనించి ప్రజలు తెలుగుదేశం పార్టీకి భారీ మెజార్టీని కట్టబెట్టారన్నారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ నాసిర్, షేక్ మహ్మద్, షఫీ, ఫయాజ్, విన్నకోట రాధాకృష్ణ, శ్రీనివాసులు, పుల్లయ్య, శ్రీనివాసులు నాయుడు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ఉన్నారు

## మండలంలో తెరుచుకున్న పాఠశాలలు



**కోవూరు, జూన్13ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు గురువారం వేసవి సెలవులు అనంతరం తెరుచుకున్నాయి. అన్ని పాఠశాలల్లో యథావిధిగా రోజు చేసే కార్యక్రమాలను సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణలో చేపట్టారు. గురువారం ప్రతి పాఠశాలలో 50 శృతంపైగా హాజరు రావడం జరిగిందని సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

## విద్యార్థులకు అభినందనలతో పాఠ్యపుస్తకాలు పంపిణీ




**బుచ్చి జూన్ 13 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం శ్రీగోపాలకృష్ణయ్యస్కూల్‌లో గత సంవత్సరం ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందిస్తు వారికి ఈ విద్యా సంవత్సరానికి కావలసిన పాఠ్యపుస్తకాలు, నోడ్సులు, జామెంట్రీబాక్స్‌లు, స్కెచ్‌సెట్, రైటింగ్ ప్యాడ్, పెన్సిల్స్,డిక్షనరీ, బ్యాగు 13 మంది విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరివీధి రాధాకృష్ణయ్య, బిజెపి అధికారప్రతినిధి గంజం పెంచల ప్రసాద్ పోలిశెట్టి వెంకటేశ్వర్లు, కరస్పాండెంట్ నేలనూతల శ్రీదర్, ప్రిన్సిఫాల్ సురేఖ, తల్లిదండ్రులు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గోన్నారు. ఈ సందర్బంగా అతిధులు మాట్లాడుతు విద్యార్థులలో పోటీ తత్వం ఉండాలని, కష్టపడ్డ ప్రతి విద్యార్థిని ఇలా అభినందించి ప్రోత్సహించడం ద్వారా వారిలో పట్టుదల వస్తుందని అన్నారు. ఈ సందర్బంగా శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్ యాజమాన్యాన్ని ఉపాధ్యాయులను అభినందించారు.

## జెండాదిబ్బలో టిడిపి నేతల విజయోత్సవ సంబరాలు



**సంగం జూన్ 13 ప్రభాతవార్త :** సంగం మండలం జెండాదిబ్బ గ్రామంలో టిడిపి నాయకులు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్వతా వెంకటరత్నం, కంచర్ల నారాయణనాయుడు, జబ్బార్ నెల్లూరు పెంచలయ్యలు మాట్లాడుతు ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు,మంత్రిగా ఆనం రామనారాయణరెడ్డి ప్రమాణస్వీకారం చేయడం ఎంతో శుభపరిణామమని అన్నారు. ఆత్మకూరు నియోజకర్గం మరోసారి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నాయకత్వంలో అనూహ్యరీతిలో అభివృద్ధి చెందుతుందని అన్నారు. అలాగే జెండాదిబ్బ గ్రామం కూడా అన్ని విదాల అభివృద్ధి చెందుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు.ఈ సందర్బంగా డీజెతో పెద్దఎత్తున బాణా సంచి కాలుస్తు గ్రామంలో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరు పెంచలయ్య,కిష్టయ్య,మధు పఠాన్ ఫయాజ్, సనావుల్లా,ఎస్‌కె.సర్దార్, షఫి, రహమత్, గువ్వాడి చంద్రశేఖర్, పెంచల నరసింహరావు, సాదిక్,ఖాజావలి,సుల్తాన్ తాండ్ర శ్రీనివాసులు, మురళీ,వెంకయ్య ,రమష్ తదితరులు పాల్గోన్నారు.

## ఎక్స్‌ప్రెస్ రైళ్లలో చోరీలపై ముమ్మర దర్యాప్తు

**బిట్రగుంట, జూన్ 13 ప్రభాతవార్త :** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వరపాళెం రైల్వే స్టేషన్ సమీపంలో బుధవారం వేకువజామున రెండు సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో జరిగిన దోపిడీపై జిఆర్‌పి, ఆర్‌పిఎఫ్ బృందాలు దర్యాప్తును వేగవంతం చేశాయి. శ్రీ వెంకటేశ్వరపాళెం రైల్వే స్టేషన్‌లో బుధవారం వేకువజామున నరసాపురం నుండి ధర్మవరం వెళ్లే ఎక్స్‌ప్రెస్, శ్రీ షిర్డీ సాయినగర్ నుంచి తిరుపతి వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైళ్లలో దోపిడీలు జరిగిన విషయం విధితమే. దీనిపై బాధితులు తిరుపతిలో జిఆర్‌పి పోలీసులకు ఫిర్యాదు ఇవ్వడంతో జిఆర్‌పి ఉన్నతాధికారులు, ఆర్‌పిఎఫ్ సిబ్బంది దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్లలో శ్రీ వెంకటేశ్వరపాళెంలో జరిగిన దోపిడీ ప్రయాణికులను కలవరపాటుకు గురిచేయడంతో పాటు జిఆర్‌పి, ఆర్‌పిఎఫ్ సిబ్బందికి సవాల్‌గా మారాయి. ఈ దోపిడీలకు సంబంధించిన వివరాలు ఇలావున్నాయి.నరసాపురం నుంచి ధర్మవరం వెళ్లే 17242 ఎక్స్‌ప్రెస్ రైలు బుధవారం వేకువజామున శ్రీ వెంకటేశ్వరపురం ఔటర్ సిగ్నల్ వద్ద 2 గంటల 10 నిమషాలకు ఆగగా అందులో ప్రయాణిస్తున్న తెనాలికు చెందిన పద్మ వద్ద వున్న సంచిని దొంగలు ఎత్తుకుపోయారు. అందులో రెండు సెల్‌ఫోన్లు, 13 వేల 500 రూపాయల నగదు చోరీకి గురైంది. అదే రైలులో ఎస్11, ఎస్ 13 కోచ్‌లో బంగారు గొలుసులు కూడా పోయినట్లు తెలిసింది. నరసాపురం-ధర్మవరం రైలు కదిలి వెళ్లగానే సిగ్నల్ క్లియరెన్స్ కోసం శ్రీ షిర్డీ సాయినగర్ నుంచి తిరుపతి వెళ్లే 07638 ప్రత్యేక రైలు శ్రీ వెంకటేశ్వరపాళెం రైల్వే స్టేషన్‌లో ఆగింది. తిరిగి రైలు కదిలే సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు చైన్ లాగి ఆ రైలులో ఎస్3 కోచ్‌లో ఓ మహిళ వద్ద 18 గ్రాముల బంగారు గొలుసు, మరో మహిళ వద్ద 12 గ్రాముల బంగారు గొలుసు తస్కరించి అటవీ ప్రాంతంలోకి పారిపోయారు. దొంగలు నల్ల దుస్తులు, మాస్కులు ధరించినట్లు ప్రయాణికులు గుర్తించారు.శ్రీ షిర్డీ సాయినగర్ రైలు వెళ్లగానే సర్కార్ ఎక్స్‌ప్రెస్ రైలు కూడా సిగ్నల్ క్లియరెన్స్ కోసం శ్రీ వెంకటేశ్వరపాళెం రైల్వే స్టేషన్‌లో ఆగింది. అయితే ముందు వెళ్లిన ఎక్స్‌ప్రెస్ రైళ్లలో వరుస చోరీలు జరగడంతో జిఆర్‌పి, ఆర్‌పిఎఫ్ సిబ్బంది అప్రమత్తమయ్యారు. దాంతో సర్కార్ రైలులోని ప్రయాణికులు చోరీలు జరగకపోవడంతో ఊపిరిపీల్చుకున్నారు. ఈ దోపిడీలు ఛేదించేందుకు జిఆర్‌పి, ఆర్‌పిఎఫ్ ఉన్నతాధికారులు రంగంలో దిగడంతో వారికి సవాల్‌గా మారింది. ఈ దోపిడీలపై కొన్ని పత్రికలలో సిగ్నలింగ్ ట్యాపరింగ్ వల్ల జరిగాయని ప్రచురించిన వార్తలు నిరాదారమని జిఆర్‌పి పోలీసులు ఖండించారు. ట్రాఫిక్ రద్దీగా వుండటంతో క్లియరెన్స్ కోసం శ్రీ వెంకటేశ్వరపాళెంలో ఔటర్‌లో వీటిని నిలపాల్సి వచ్చిందని ఇదే అదునుగా భావించి ప్రయాణికులు గాడ నిద్రలో వుండటంతో దుండగులు చోరీలకు పాల్పడ్డారని తెలిపారు. ఎక్స్‌ప్రెస్ రైళ్లలో సుదూర ప్రాంతాలకు వెళ్తున్న ప్రయాణికుల కోసం జిఆర్‌పి,ఆర్‌పిఎఫ్ పోలీసుల గస్తీలు ముమ్మరం చేయాల్సి వుంది. ప్రస్తుతం జరిగిన చోరీల ఫిర్యాదులన్ని ప్రయాణికులు తిరుపతిలో ఫిర్యాదు చేయగా వాటిని తమ పరిధిలోకి బదిలీ కాగానే కేసులు నమోదు చేస్తామని కావలి జిఆర్‌పి ఎస్ఐ అరుణకుమారి తెలిపారు. కాగా ఇటీవల కాలంలో ఈ తరహా దోపిడీలు ఈ ప్రాంతంలో జరగడం ప్రప్రధమం.

## నీట్‌లో ఎంబిబిఎస్ సీటు సాధించిన శ్రీ చైతన్య విద్యార్థి విష్ణుసూర్యతేజ ప్రకాష్



**కావలి రూరల్, జూన్ 13 ప్రభాతవార్త :** అత్యంత ప్రతిష్టాత్మకమైన నీట్‌లో ఎంబిబిఎస్ సీటును కావలి పాతవూరులోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థి విష్ణుసూర్యతేజ ప్రకాష్ సాధించారు. ఈ సందర్భంగా కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో విష్ణుసూర్యతేజ ప్రకాష్‌కు కళాశాల కరస్పాండెంట్ ఎస్.వెంకయ్య, డైరెక్టర్లు పి.వి.ఎస్.ప్రసాద్, యం.కొండయ్య, ప్రిన్సిపాల్ టి.లుకోధర్, బాటనీ అధ్యాపకులు మల్లికార్జునరావు, అధ్యాపకులు పూలబొకె అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఎస్.వెంకయ్య మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థి విష్ణుసూర్యతేజ ప్రకాష్ నీట్‌లో ఎంబిబిఎస్ సీటు సాధించడం చాలా సంతోషంగా వుందన్నారు. ఇలాంటి అత్యుత్తమైన ర్యాంకులు తమ కళాశాల విద్యార్థులు ఎన్నో కైవసం చేసుకోవడం జరిగిందన్నారు. విద్యార్థులు విష్ణుసూర్యతేజ ప్రకాష్‌ను ఆదర్శంగా తీసుకొని అత్యుత్తమ ర్యాంకులు సాధించాలన్నారు. విష్ణుసూర్యతేజ ప్రకాష్ తల్లి మాట్లాడుతూ శ్రీ చైతన్య జూనియర్ కళాశాల అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. కళాశాలలోని అధ్యాపకుల శ్రద్ధ వల్లే తమ కుమారుడు ఇంతటి ఘనవిజయం సాధించాడని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యానికి, డైరెక్టర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఎన్ఎస్ఎస్ జాతీయ సమైఖ్య శిబిరానికి శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎంపిక



**కావలి రూరల్, జూన్ 13 ప్రభాతవార్త :** విక్రమ సింహపురి యూనివర్శిటీ నుంచి ఎన్ఎస్ఎస్ జాతీయ సమైఖ్య శిబిరానికి కావలి శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో చదువుతున్న జి.దీక్షిత, యం.ఆకాంక్షలు ఎంపిక కావడం పట్ల కళాశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. ఈ నెల 14వ తేది నుండి 20వ తేది వరకు కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరులోని బెంగుళూరు సిటీ యూనివర్శిటీలో ఎన్ఎస్ఎస్ జాతీయ సమైఖ్య శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ పి.జానకి రాం మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల నుండి ఎన్ఎస్ఎస్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని త ద్వారా విద్యార్థులు కూడా ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని తెలిపారు. దీనివల్ల తమ కళాశాల విద్యార్థులు యూనివర్శిటీ స్థాయిలో ఎంపికైన పది మందిలో ఇద్దరు వుండటం గర్వకారణంగా వుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ పి.వి.రావు మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులను మానసిక వత్తిడులకు గురికాకుండా సామాజిక సేవతో పాటు మానసికంగా దృడంగా మార్చడానికి స్పోర్ట్స్‌లో కూడా ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవికాంత్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.వి.సాయితేజ, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని జి.దీక్షిత,యం.ఆకాంక్షలను అభినందించారు.

## ముందస్తు పరీక్షలతో క్యాన్సర్‌కి చెక్




**నెల్లూరు, జూన్ 13, ప్రభాతవార్త - వైద్యం :** క్యాన్సర్‌ని నియంత్రించాలంటే ముందస్తు స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడమే సరైన పద్ధతిని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మల్లి పెంచలయ్య తెలిపారు. గురువారం నగరంలోని దర్గామిట్టలో ఉన్న సర్వజన ప్రభుత్వ పెద్ద ఆసుపత్రిలో మూడో విడత క్యాన్సర్ స్క్రీనింగ్ శిక్షణా తరగతులను మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ వసుంధర దేవి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మల్లి పెంచలయ్య వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ గోవింద్ ఎన్‌సిడిపిఓ సుధీర్ కుమార్, జిల్లా కోఆర్డినేటర్ విజయ్ విష్ణు జ్యోతి ప్రజ్వల చేసి శిక్షణా తరగతులను ప్రారంభించారు. ఈ శిక్షణ తరగతులను జిల్లాలోని మెడికల్ అధికారులు ఫీల్డ్ స్టాఫ్ అయినా ఎంఎల్‌హెచ్‌పిలకు అర్బన్ ఏఎన్ఎంలకు నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు. శిక్షణ తీసుకున్న సిబ్బంది ఎన్‌సిడిపిఓ కమ్యూనిటీ లెవెల్‌లో వ్యాధి లక్షణాలున్న వ్యక్తులను గుర్తించి చికిత్సను ప్రోత్సహించడం జరుగుతుందని జిల్లా వైద్యాధికారి పెంచలయ్య తెలిపారు. క్యాన్సర్‌ని నిర్మూలించడం మన అందరి బాధ్యతని శిక్షణ తరగతులకు హాజరైన సిబ్బంది తరగతులను చక్కగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని నెల రోజుల పాటు దశలవారీగా నిర్వహిస్తున్నట్లు కావలి, అత్మకూరులలో కూడా ప్రారంభించినట్లు డాక్టర్ సుధీర్ కుమార్ తెలిపారు.

## ప్రశాంతిరెడ్డిని అభినందిస్తున్న సీడీపీవో

**కోవూరు, జూన్13ప్రభాతవార్త :** కోవూరు ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని గురువారం వారి నివాసంలో కోవూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో జ్యోతి ప్రత్యేకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె ఐసీడీఎస్ ద్వారా చేస్తున్న సేవలను గురించి ఎమ్మెల్యేకు వివరించారు.



## ఎఫ్‌ఏసీడీఎస్సీడబ్ల్యూ గా వెంకటయ్య

**నెల్లూరు టౌన్, జూన్ 13, ప్రభాతవార్త :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా డీఎస్‌డబ్ల్యూ ఈ వో జిల్లా షెడ్యూల్ కులముల కో-ఆపరేటీవ్ సహకార సంస్థ ఎగ్జిక్యూటీవ్ డైరక్టర్‌గా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి వై.వెంకటయ్యకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ విధులను ఒక సంవత్సరం పది రోజుల పాటు పూర్తి అదనపు బాధ్యతలను శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా పొదలకూరులోని వ్యవసాయ పరిశోధన కేంద్రంలో సీనియర్ సైంటిస్టుగా ఉన్న కే.రమేష్ విజయవంతంగా నిర్వహించారు. ఆయన గత ఏడాది జూన్ 3వ తేదీన ఈ బాధ్యతలను చేపట్టారు. ఏడాది కాలం పూర్తి కావడంతో ఆయనకు మాతృ సంస్థకు బదిలీ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి ఉత్తర్వులు గురువారం వెలువడ్డాయి.

## కోవిడ్‌తో తల్లిదండ్రులు కోల్పోయిన చిన్నారులకు పది లక్షలు



**సంగం జూన్ 13 ప్రభాతవార్త :** సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలో అల్లాడిసాయి,అల్లాడి కవిత కోవిడ్,19తో 2021 లో మృతి చెందడం జరిగింది.వీరికి పిఎంకేర్ ఫర్ చిల్డ్రన్స్ స్టేట్ స్కీమ్‌లో 10 లక్షలు మంజూరు అయినట్లు సిడిపిఒ సునీలత తెలిపారు. పిల్లల మేరతో ఆ నగదు డిపాజిట్ చేసి బాండ్లు సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా బాధితుల పిల్లలైన లాస్య,ప్రజ్వలాకు అందజేయడం జరిగిందని చెప్పారు.ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ రమాదేవి,పద్మావతి, అంగన్‌వాడీ కార్యకర్త బి. సుగుణమ్మ, పిల్లల పెద్దనాన్న,పెద్దమ్మ మారెళ్ళ పెంచలయ్య, వాణి పాల్గొన్నారు.

## స్టేట్‌బ్యాంక్ రిన్ సమాధాన్ ను సద్వినియోగం చేసుకోవాలి



**వింజమూరు,జూన్13,ప్రభాతవార్త :** భారతీయ స్టేట్ బ్యాంక్‌లో రుణాలు పొంది సకాలంలో చెల్లించని వారు రుణ ఎగవేత దారులుగా ఉండకుండా స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా రిన్ సమాధాన్ ఓటిఎస్ స్కీమ్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌బిఐ మేనేజర్ వై.రామకృష్ణ పేర్కొన్నారు. గురువారం స్థానిక బ్రాంచ్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎస్‌బిఐ లో 20లక్షల లోపు రుణాలు పొంది వివిధ కారణాలతో చెల్లించకుండా ఉన్నవారు బ్యాంక్ ప్రవేశపెట్టిన ఓటిఎస్ స్కీమ్‌ను సద్వినియోగం చేసుకుంటే అసలులో రాయితీ, వడ్డీలో రాయితీ ఇస్తారని తెలిపారు. మిగిలిన సొమ్మును చెల్లిస్తే తిరిగి కొత్త రుణాలు కూడా మంజూరు చేస్తారన్నారు. మరిన్ని వివరాలకు స్థానిక బ్రాంచ్ కార్యాలయంలో సంప్రదించి రిన్ సమాధాన్ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## హెల్త్ క్లినిక్ తలుపులు పగులగొట్టిన గుర్తు తెలియని వ్యక్తులు



**వింజమూరు,జూన్13,ప్రభాతవార్త :** వింజమూరు మండలం ఊటుకూరు గ్రామంలో గత ప్రభుత్వంలో పేదలకు నాణ్యమైన ఆరోగ్య సేవలందించేందుకు నిర్మించిన హెల్త్ క్లినిక్ భవనం తలుపులను గుర్తు తెలియని వ్యక్తులు పగులగొట్టారని ఎంఎల్‌హెచ్‌పి పి.శివారాణి తెలిపారు. బుధవారం సాయంత్రం విధులు ముగించుకొని వెళ్ళామని, గురువారం కావలిలో వైద్య ఆరోగ్య శాఖ నిర్వహించిన సమావేశానికి వెళ్ళడంతో గ్రామస్తులు తలుపులు పగులగొట్టిన విషయాన్ని తెలియజేయడంతో సంఘటనా స్థలానికి వెళ్ళి పరిశీలించి జరిగిన సంఘటనను కార్యదర్శికి, వైద్యాధికారికి తెలియజేయడంతో పాటు ఫోలీసులకు కూడా ఫిర్యాదు చేశామని ఆమె తెలిపారు.

## కాకర్లకు అభినందనలు తెలిపిన గూడా




**వింజమూరు,జూన్13,ప్రభాతవార్త :** ఉదయగిరి ఎమ్మెల్యేగా ఎన్నికైన కాకర్ల సురేష్‌ను మండల టిడిపి మాజీ కన్వీనర్ గూడా నరసారెడ్డి, నాయీబ్రాహ్మణ సంఘ నాయకులు తాళ్ళూరి రమణయ్యలు అభినందించారు. కాకర్ల గెలుపుతో ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి పథంలో పరుగులెడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మర్యాదపూర్వకంగా మంత్రి ఆనంను కలిసిన మన్నేటి



**ఉదయగిరి,జూన్13,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎన్‌డిఏ కూటమికి ప్రజలు 164స్థానాల్లో పట్టం కట్టడం జరిగింది.ఎన్‌డిఏ కూటమి మంత్రి వర్గంలో జిల్లాలో సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన ఆనం రామ నారాయణరెడ్డిని ఎన్‌డిఏ కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తన క్యాబినేట్‌లోకి తీసుకోవడం జరిగింది.ఇందులో భాగంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకట రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఉదయగిరి నియోజకవర్గ ఎన్‌డిఏ కూటమి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కి నియోజకవర్గ అభివృద్ధిలో సహకరించి ఉదయగిరి నియోజకవర్గాన్ని పర్యాటకంగా,వ్యవసాయ,విద్య,వైద్య పరంగా సహకరించాలని ఆయనను కోరడం జరిగిందని మన్నేటి వెంకటరెడ్డి తెలిపారు.2019నుండి ఆగిన అభివృద్ధిని మళ్ళీ కొనసాగించాలని కోరారు.ఆయన వెంట మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బడేవారిపాలెం నుంచి మాలకొండకు పాదయాత్ర



**వలేటివారిపాలెం జూన్ 13, ప్రభాతవార్త :** కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి సౌజన్య ఆధ్వర్యంలో టీడీపీ కార్యకర్తలు ఐఎన్నార్ అభిమానులు మండలంలోని బడేవారిపాలెం నుంచి మాలకొండకు పాదయాత్ర చేపట్టనున్నారు.నాగేశ్వరరావు విజయంలో ఆయన సతీమణి సైతం కీలకపాత్ర పోషించింది. తనదైన శైలిలో నియోజకవర్గంలోని గడపగడపను తట్టింది.తన భర్త నాగేశ్వరరావు విజయానికి సహకరించాలని ప్రజలను అభ్యర్థించింది. ఇందులో బాగంగా మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసిం హాస్వామితోపాటు ఇష్టదైవాలకు పూజలు చేసింది. ఈ నేపద్యంలో ఆమె కష్టం నాగేశ్వరరావు గెలుపుతో ఫలించింది.మునుపెన్నడూ లేనంతగా బారీ మెజారిటీతో ఆయన కందుకూరు శాసనసభ్యులుగా గెలుపొందారు. ఈ నేపద్యంలో ఆమె మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామిని దర్శించనుంది. ఇందులో బాగంగా శుకృవారం మద్యాహ్నం 2గంటలనుంచి తన స్వగ్రామం బడేవారిపాలెం నుంచి తన బందుమిత్రులు, అభిమానులు,తెదేపా కార్యకర్తలతో కలిసి కాలినడకన స్వామివారి దర్శనానికి సౌజన్య ఆధ్వర్యంలో పాదయాత్ర ప్రారంభించనున్నారు.

## మాజీ ఉపరాష్ట్రపతిని కలిసిన ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల కుటుంబసభ్యులు

**ఉదయగిరి,జూన్13,ప్రభాతవార్త :** విజయవాడలోని స్వర్ణభారత్ ట్రస్ట్ నందు మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడుని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు .ఎమ్మెల్యే కాకర్ల సురేష్ వెంట ఆయన సతీమణి కాకర్ల ప్రవీణ, కుమార్తె కాకర్ల దాత్రి ఉన్నారు.



## మంత్రి ఆనంకు అభినందనలు తెలిపిన మెట్టుకూరు,చెన్ను



**రాపూరు,జూన్13ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట మంత్రిగా బుదవారం ప్రమాణాస్వీకారం చేసిన ఆత్మకూరు ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డికి గురువారం సెంట్రల్ బ్యాంకు మాజీ ఛైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డి, పెంచలకోన దేవస్థానం మాజీఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డిలు అభినందనలు తెలిపారు. విజయవాడలోని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డినికలిసిన వారు ఆయనకు శాలువా కప్పి,బోకే ఆందజేసి అభినందనలు తెలిపారు.ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో జిల్లా మంత్రులుగా ఆనం రామనారాయణరెడ్డి, డాక్టర్ పొంగూరు నారాయణల ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లాలో అభివృది పనులు పెద్ద ఎత్తున జరుగుతాయని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## జాతీయ పర్వతారోహణ పోటీలకు జిల్లా విద్యార్థి ఎంపిక -అభినందించిన జిల్లా ఉన్నతాధికారులు



**నెల్లూరు,జూన్13 ప్రభాతవార్త-విద్య :** జులైలో జమ్మూ,కాశ్మీర్‌లోని లడక్ పర్వత ప్రాంతాల్లో నిర్వహించనున్న జాతీయ స్థాయి పర్వతారోహణ పోటీలకు జిల్లాలోని తోటపల్లిగూడూరు మండలం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలల్లో 9వ తరగతి చదువుతున్న కే.ప్రసాద్ అనే బధిర విద్యార్థి ఎంపికై సత్తా చాటాడు. ఈనెల 7నుండి11వరకు కడపలోని గండికోట నందు నిర్వహించిన రాష్ట్రస్థాయి దివ్యాంగుల అడె ్వంచర్స్ స్పోర్ట్స్‌లో ట్రెక్కింగ్,రాంప్లింగ్, హైకింగ్‌లో ఉత్తమ ప్రతిభ కనపరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైయా ్యడు. ఈ సందర్భంగా గురువారం ఆ విద్యార్థిని జిల్లా ఏపీసి సిహెచ్ .ఉషారాణి, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావులు వారి కార్యాలయాల్లో పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. జాతీయస్థాయిలో కూడా ప్రసాద్ ఉత్తమ ప్రతిభ కనపరిచి విజేతలగా నిలవాలని,జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కో ఆరి ్డనేటర్ కె.పెంచలయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రియాజ్ అహ్మద్, ప్రత్యేక ఉపాద్యాయుడు రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఆనంను కలిసిన ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల



**ఉదయగిరి,జూన్13,ప్రభాతవార్త :** ఆంధ్రరాష్ట్ర మంత్రి వర్యులు,పెద్దలు ఆనం రామనారాయణరెడ్డిని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని గౌరవ మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డిని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కోరవడం జరిగింది.

## జనసేనాని ప్రమాణ స్వీకారం సందర్భంగా నేతల సంబరాలు



**నెల్లూరు,జూన్13 ప్రభాతవార్త-విద్య :** జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్‌కళ్యాణ్ రాష్ట్ర మంత్రి వర్యులుగా ప్రమాణస్వీకారం చేసినందుకు జిల్లా చిరంజీవి యువత, జనసేన నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఇందులో భాగంగా నగరంలోని స్థానిక ఏసీ కూరగాయల మార్కెట్‌లో యువత జిల్లా అధ్యక్షులు ఈగిసురేష్ ఆధ్వర్యంలో భారీ కేక్‌ను కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. భాణా సంచా కాల్చి వారి అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం పేదలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా చిరంజీవి యువత జిల్లా అధ్యక్షులు మార్కెట్ సురేష్ మాట్లాడుతు జనసేన అధినేత నూరుశాతం విజయాన్ని సొంతం చేసుకోవటం సంతోషంగా ఉందన్నారు. దేశంలోనే ఏ ఇతర పార్టీకి సాధ్యంకాని విధంగా 21 స్థానాలో ్ల పోటీ చేసి 21 స్థానాల్లో విజయం సాధించటంతో ఈ ఘనతను సొతం చేసుకోవటం జరిగిందన్నారు. 10 సంవత్సరాలుగా పడిన కష్టానికి నేడు ప్రజలు తమ అధినేతను ఆశీర్వదించారని జిల్లాలో పార్టీ బలోపేతానికి మరింత కృషిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సురేష్,నవీన్,చిత్తూరు రాము,గణేష్, మహేష్, శివ, రాము, సుదీర్,రసూల్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎపి భూ యాజమాన్య హక్కు చట్టాన్ని రద్దు చేసిన సియం చంద్రబాబు టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోట్లూరి

**కావలి, జూన్ 13 ప్రభాతవార్త :** ఎపి భూ యాజమాన్య హక్కు చట్టాన్ని రద్దు చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిలబెట్టుకున్నారని టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కావలి ప్రముఖ న్యాయవాది పోట్లూరు శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేశారు. గత పాలనలో సియం జగన్‌రెడ్డి అన్యాయంగా తెచ్చిన ఈ చట్టం న్యాయబద్ధం కాదని ఆంధ్రప్రదేశ్‌లో న్యాయవాదులు, ఇతర మేధావులు నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. కోర్టులు బహిష్కరించినా జగన్ ప్రభుత్వం స్పందించలేదన్నారు. ఇటువంటి పరిస్థితులలో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మేనిఫెస్టోలో ఈ అక్రమ చట్టాన్ని రద్దు చేస్తానని ప్రకటించడం జరిగిందన్నారు. అధికారంలోకి రాగానే ఈ చట్టాన్ని రద్దు చేసి చూపించారన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారన్నారు. ఈ చట్టాన్ని రద్దు చేయాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి చేసిన పోరాటం ఫలించిందని వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. చంద్రబాబుకు రుణపడి వుంటామన్నారు. ఆంధ్రప్రదేశ్ ఇక అభివృద్దిలో పరుగులు తీస్తుందని తెలిపారు.

## శంకరనగరం ఘటనపై జిల్లా ఎస్పీ ఆరా



**అనంతసాగరం,జూన్13,ప్రభాతవార్త :** మండలంలోని శంకరనగరంలో బుధవారం రాత్రి టిడిపి సంబరాల్లో వైసిపి వర్గానికి టిడిపి వర్గాల మధ్య ఘర్షణ నెలకొంది. గురువారం జిల్లా ఎస్పీ ఆరీఫ్‌హపీస్ శంఖరనగరంలో ఘటనా స్థలాన్ని పరిశీలించి విచారించారు. బుధవారం టిడిపి అధినేత నారాచంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం , ఆత్మకూరు ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేపట్టిన నేపథ్యంలో గ్రామంలో టిడిపి నాయకులు సంబరాలు జరుకుంటున్న సమయంలో టిడిపి వర్గీయులు, వైసిపి వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. మారణాయుధాలతో వైసిపి వర్గాలు దాడి చేయడంతో పలువురికి గాయాలు కాగా ఒకరిపరిస్థితి విషమంగా ఉంది. ఈ నేపథ్యంలో ఘటనకు గల కారణాలను జిల్లా ఎస్పీ ఆరా తీశారు. ఈసందర్భంగా మీడియాతో ఎస్పీ ఆరీఫ్ ఆఫీస్ మాట్లాడుతూ దాడిచేసిన వారిపై కేసు నమోదు చేశామన్నారు. ప్రస్తుతం పదిమందిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నామన్నారు. గ్రామంలో ప్రశాంత వాతావరణం వచ్చేందుకు పోలీస్ పికెటింగ్, బందోబస్తు కొనసాగిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఎస్పీవెంట డియస్పీ కోటారెడ్డి, సిఐ వేణు, ఎస్ఐలు సూర్యప్రకాష్‌రెడ్డి, విశ్వనాధరెడ్డి, ముత్యాల రావ్ తదితరులు పాల్గొన్నారు.